www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 4 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 97 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## దేశవ్యాప్తంగా నాన్-ఏసీ రైడ్‌లను ప్రారంభించిన ఓలా

ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఓలా కన్స్యూమర్ మంగళవారం నాన్-ఏసీ రైడ్ కేటగిరీని దేశవ్యాప్తంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఓలా దేశంలోనే ఈ రకమైన సేవలను అందించే ఏకైక సంస్థగా అవతరించింది. దీనివల్ల క్యాబ్ సేవల్లో ఎక్కువ ఆప్షన్లు లభిస్తాయని, ఇది కస్టమర్ల పట్ల కంపెనీ నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపింది. అన్ని ధరల్లో, రోజువారీ ప్రయాణ అవసరాలను తీర్చడంలో ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొంది. ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో నాన్-ఏసీ రైడింగ్ వల్ల తక్కువ ధరకే క్యాబ్ సేవలు లభిస్తాయి. లక్షలాది మంది ప్రజలు రోజువారీ, ధరల-ఆధారిత రవాణాపై ఆధారపడతారు.

# లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం



- రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ప్రసంగం
- ఆడబిడ్డలు యజమానులు అయ్యారు

హైదరాబాద్

త్వరలో మరో 40,000 ఉద్యోగాల భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.262 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యంత్రి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్?లో నిర్వహించిన ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే బహుజన దండు కట్టారని - మిగతా3లో



## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

- హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య
- హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. - మిగతా3లో




### కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ'

## తప్పనిసరేం కాదు

- కేంద్ర టెలికామ్ విభాగం ప్రకటన
- సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు
- సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారు
- తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది
- యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడి

## కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి

- డబ్బు కట్టలేదని బిడ్డర్ ఆస్తులపై విచారణ
- హర్యానాలో రూ.1.17 కోట్లకు నంబర్ ప్లేట్ గెలుచుకున్న వ్యక్తి
- గడువులోగా డబ్బు చెల్లించడంలో విఫలం
- బిడ్డర్ సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణకు ప్రభుత్వం ఆదేశం
- సాంకేతిక సమస్యలు, కుటుంబ సభ్యుల అభ్యంతరమే కారణమంటున్న బిడ్డర్
- నంబర్ ప్లేట్‌కు మళ్లీ వేలం నిర్వహించనున్న అధికారులు



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్
- మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు



## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

- అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్
- ఆంక్షలు విధిస్తే ఆ దేశ సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశముందని వ్యాఖ్య
- నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్

### మునిసిపాలిటీలు విలీనం..

## 'డ్రాఫ్ట్' తయారీలో లీనం



- ఆర్డినెన్స్ వచ్చాక.. మూడు రోజుల్లో నోటిఫికేషన్
- జీహెచ్ఎంసీలో వార్డుల డీలిమిటేషన్‌కు అధికారుల పేపర్ వర్క్
- ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణ
- 27 మునిసిపాలిటీల విలీనం నేపథ్యంలో..

హైదరాబాద్

శివారు మునిసిపాలిటీలు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో విలీనమయ్యాయి.. అధికారులు డ్రాఫ్ట్ తయారీలో లీనమయ్యారు.. ఈ మేరకు వార్డుల పునర్విభజనకు రంగం సిద్ధమవుతోంది. జీహెచ్ఎంసీలో 20 మునిసిపాలిటీలు, 7 మునిసిపల్ కార్పొరేషన్ల విలీనానికి సంబంధించిన ఆర్డినెన్స్ వెలువడిన అనంతరం మూడు రోజుల్లోగా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు సాగుతోంది.. వార్డుల పునర్విభజనపై ప్రజల అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం అధికారులు తుది నోటిఫి కేషన్ జారీ చేయనున్నారు. విలీనమవుతున్న మునిసిపాలిటీలు, కార్పొ రేషన్లు ఉన్న ప్రాంతాన్ని ఇప్పటికే తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీ క్యూర్)గా పిలుస్తున్నారు. అయితే దానికి చట్టబద్ధత కల్పించేందుకూ కసరత్తు చేస్తున్నారు. ఔటర్ రింగ్‌రోడ్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఇకపై టీక్యూర్‌గానే వ్యవహరించనున్నారు. ఈ పరిధిలో - మిగతా3లో



### స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత

## భూధార్ కార్డులు పంపిణీ చేస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఆలస్యమైనా భూ భారతి వ్యవస్థను మరింత పటిష్టంగా రూపొందిస్తాం
- హిల్ట్ పాలసీపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కావాలనే రాజకీయం చేస్తోందని ఆక్షేపణ
- ఐదు రెవెన్యూ గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నాం
- "భూ భారతిలో నియమనిబంధనలు కఠిన తరం చేశాం.

# ప్రధానికి ఆహ్వానం

- ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ప్రధానికి ఆహ్వానం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం
- మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్



ఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ప్రధానికి ఆయన ఆహ్వానం అందించారు. పార్లమెంట్ భవనంలో జరిగిన ఈ భేటీలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రేవంత్ వెంట ఉన్నారు. సుమారు అరగంటపాటు ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. డిసెంబర్ 8,9వ తేదీల్లో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అలాగే.. రీజినల్ రింగ్ రోడ్డు, బెంగళూరు చెన్నై హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్, మెట్రో విస్తరణకు నిధులు ఇవ్వాలని సీఎం ప్రధానిని కోరినట్లు తెలుస్తోంది. అంతకు ముందు తెలంగాణ - మిగతా3లో

# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే

**ముంబై :** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యులకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా ? యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే




విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

# మారని పాకిస్తాన్ వక్రబుద్ధి


## వరద బాధితులకు ఎక్స్‌పైర్ ఫుడ్

**లాహోర్ :** పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుంది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవాటుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది.దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది.శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది.దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్



అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.
పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషధాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.
ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ.. బీజేపీ ఎంపీలకు ప్రధాని కీలక సూచనలు



వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాంతో ఎస్ఐఆర్ నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హతలేని వారిని తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఎంపీలను ప్రధాని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని మోదీ సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండానే విపక్షాల ట్రాప్‌లో పడవద్దని ఎంపీలను హెచ్చరించారు. అదేవిధంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, 2021లో ఆ సంఖ్య 65కు చేరిందని చెప్పారు. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలను కోరారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్




2028 సంవత్సరం నాటికి స్పేస్ లో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రం ప్రభుత్వం తెలిపింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతోనే దీని నిర్మాణం చేపడుతున్నామని పార్లమెంటులో బుధవారం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేందర్ సింగ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి తొలి మాడ్యూల్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. భారతీయ అంతరిక్ష స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ తెలిపారు. దీనికి సంబంధించిన కీలమైన డిజైన్ మైల్ స్టోన్ ను ఇస్రో పూర్తిచేసిందన్నారు. దీని నిర్మాణం పూర్తయితే భారత వ్యోమగాములు అంతరిక్ష ప్రయాణం, సాంకేతిక ప్రయోగాలు, పరిశోధనలు చాలా సులభతరమైతాయని వారు పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ 1న భారతీయ అంతరిక్ష స్టేషన్ మ్నొదటి మాడ్యుల్ నిర్మాణానికి పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీనికి రూ.20,193 కోట్ల నిధులు కేటాయించగా 2028 వరకూ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. 2035 నాటికి ఇది పూర్తిస్థాయిలో సేవలు అందించే అవకాశం ఉంది. భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు పూర్తయితే అమెరికా, రష్యా, చైనా దేశాల తర్వాత స్పేస్ లో స్వంత అంతరిక్ష స్టేషన్ కలిగిన నాలుగవ దేశంగా భారత్ రికార్డు సృష్టిస్తుంది.

### కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ' తప్పనిసరేం కాదు

కొత్తగా తయారయ్యే మొబైల్ ఫోన్లలో 'సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. యాప్‌ను తప్పనిసరి చేస్తూ గతంలో జారీచేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు బుధవారం భారత టెలికామ్ విభాగం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్య అని విపక్షాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగిందని, తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో పేర్కొన్నది. సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారని, తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది. యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడించారు. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, ఇది దాదాపు పదింతల పెరుగుదల అని కేంద్రం తెలిపింది. సంచార్ సాథీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్‌స్టలేషన్‌ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిందని టెలికామ్ విభాగం తన ప్రకటనలో పేర్కొన్నది.

### వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి



పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు. గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

### ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..



ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది బుధవారం ఉదయం బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. అక్కడ మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలి వద్ద భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

### కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి




హర్యానాలో ఓ ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌ను రికార్డు స్థాయిలో రూ.1.17 కోట్లకు వేలంలో గెలుచుకుని, ఆ తర్వాత డబ్బు చెల్లించడంలో విఫలమైన వ్యక్తిపై అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బిడ్డర్ ఆస్తులు, ఆదాయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని రవాణా శాఖను ఆదేశించినట్లు మంత్రి అనిల్ విజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... నవంబర్ 26న '%ఎ=88దీ%8888' అనే నంబర్ ప్లేట్‌కు ఆన్‌లైన్‌లో వేలం జరిగింది. రూ.50,000 కనీస ధరతో ప్రారంభమైన ఈ వేలంలో రోములస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అయిన సుధీర్ కుమార్ అత్యధికంగా రూ.1.17 కోట్లకు బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. అయితే, ఈ నెల 1వ తేదీతో డబ్బు చెల్లించేందుకు గడువు ముగిసినా ఆయన స్పందించలేదు. కేవలం రూ.11,000 సెక్యూరిటీ డిపాజిట్‌ను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై హర్యానా రవాణా శాఖ మంత్రి అనిల్ విజ్ తీవ్రంగా స్పందించారు. "వేలంలో పాల్గొనడం ఓ హాబీ కాదు, అదొక బాధ్యత. ఆర్థిక స్థోమత లేకుండా వేలంలో ధరలను పెంచే వారిని నిరోధించడానికే ఈ చర్యలు తీసుకుంటున్నాం. సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణ జరిపి, అవసరమైతే ఆదాయపు పన్ను శాఖకు కూడా లేఖ రాస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు సుధీర్ కుమార్ స్పందిస్తూ.. సాంకేతిక సమస్యల వల్ల డబ్బు జమ చేయలేకపోయానని తెలిపారు. ఒక నంబర్ ప్లేట్ కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి తన కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదని, వారితో చర్చిస్తున్నట్లు చెప్పారు. అధికారులు మాత్రం ఈ నంబర్ ప్లేట్‌ను మళ్లీ వేలానికి ఉంచనున్నట్లు ప్రకటించారు.

# మాట నెగ్గించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




**నల్గోండ :** మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యం షాపుల నిర్వహణపై తనదైన శైలిలో కొన్ని షరతులు విధించిన సంగతి తెలిసిందే. ఊరి చివరనే మద్యం షాపులు, మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే అమ్మకాలు, పర్మిట్ రూములకు సాయంత్రం 6 గంటల తర్వాతే అనుమతి వంటి సూచనలు చేశారు. తాజాగా మద్యం దుకాణాలు గెలుచుకున్న షాపు యజమానులు.. ఇప్పుడు వాటిని అమలు చేస్తున్నారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే మాట నెగ్గిందని చర్చించుకుంటున్నారు. అన్ని చోట్లా ఇలానే ఉంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నిత్యం ఏదో ఒక అంశం మీద స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. ఈక్రమంలో గతంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైన్ షాపులు దక్కించుకున్న వారు.. గ్రామానికి చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని.. అలానే ఉదయం నుంచే వైన్స్ తెరవద్దని.. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. దీనితో పాటుగా.. అసలు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని.. ఒకవేళ ఇవ్వాల్సి వస్తే.. సాయంత్రం ఆరు గంటల తర్వాతే వాటిల్లోకి అనుమతివ్వాలని సూచించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో పెద్ద గందరగోళమే చెలరేగింది. కానీ ఈ అంశంలో రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ఆయన సూచనలు అమలు చేస్తున్నారు దుకాణాదారులుమునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్స్ యజమానులు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు ఊరి బయటే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అలానే ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం విక్రయాలు మొదలుపెడుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్‌రూంలోకి అనుమతి ఇస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారని కామెంట్ చేస్తున్నారు స్థానికులు. అన్ని గ్రామాల్లో ఇదే అనుసరిస్తే.. చాలా బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల యజమానులతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్యం షాపు ఓనర్స్‌కు కీలక సూచనలు చేశారు. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, సిండికేట్ ఏర్పడకూడదని.. ఊరి చివరే మద్యం అమ్మకాలు జరపాలని.. అలానే పర్మిట్‌రూంలకు పర్మిషన్ ఇవ్వొద్దని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వారికి సూచించిన సంగతి తెలిసిందే. అనంతరం మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. హైదరాబాద్‌లోని తన నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆయన పెట్టిన కండీషన్లకు మద్యం దుకాణాదారులు, వ్యాపారులు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఊరి బయటే మద్యం షాపులను ఏర్పాటు చేయగా.. తాజాగా సోమవారం వాటిని ప్రారంభించారు. అలానే ఎమ్మెల్యే సూచించనట్లుగానే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతనే మద్యం విక్రయాలు ప్రారంభించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్‌కు కేంద్రం నిధులు



**వరంగల్ :** వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగా.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం నిధులను వేగవంతం చేస్తోంది. ఇప్పటికే రూ.30 కోట్లు రాష్ట్రానికి అందజేయగా.. త్వరలో మరో రూ.30 కోట్లు ఇస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రూ.1,700 కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్న ఈ పార్కులో.. ఎవర్ టాప్ టెక్స్ అనే కొరియా కంపెనీ రూ.1,100 కోట్లు పెట్టుబడి పెట్టి 12 వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఈ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న వరంగల్ జిల్లా రూపురేఖలను మార్చే శుభవార్త ఇది. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. దేశంలోని అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఒకటైన ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులు వేగవంతం కావడంపై ఓరుగల్లు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ పీఎం-మిత్ర పథకం కింద ఎంపికైన దేశంలోని 7 మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఒకటి. ఈ ప్రాజెక్టు పురోగతిపై కేంద్ర మంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం రూ. 200 కోట్ల వ్యయంతో ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి తొలి విడతగా రూ. 30 కోట్లు అందజేయగా.. త్వరలోనే మరో రూ. 30 కోట్లు కేటాయిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలం శాయంపేట, సంగెం మండలం చింతపల్లి గ్రామాలలో సుమారు 2 వేల నుండి 3 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు.భూసేకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పార్కు ద్వారా మొత్తం రూ. 1,700 కోట్ల పెట్టుబడులు వస్తాయని.. తద్వారా 12,500 మందికి పైగా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు ఉపాధి లభిస్తుందని అంచనా. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో విజయం సాధించింది. ఎవర్ టాప్ టెక్స్ అనే దక్షిణ కొరియా కంపెనీ ఈ పార్కులో ఏకంగా రూ. 1,100 కోట్ల మేర భారీ పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసుకుంది.ఈ పెట్టుబడితో 11 వేల మందికి ఉపాధి కల్పిస్తామని కంపెనీ హామీ ఇచ్చింది. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాజెక్టు కావడంతో... దీని నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ పర్యవేక్షిస్తుంది. ఈ పార్కులో పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి అన్ని రకాల అత్యాధునిక మౌలిక వసతులను (రోడ్లు, విద్యుత్, నీరు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు) కల్పిస్తున్నారు.యంగ్ వన్ కార్పొరేషన్ కంపెనీ ఇప్పటికే ఈ పార్కులో తన వాణిజ్య ఉత్పత్తిని (2025 అక్టోబర్ నుండి) ప్రారంభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించి పార్కు భూమిపూజ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వరంగల్ ఆర్థిక దశను పూర్తిగా మార్చనుంది.

# స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత భూధార్ కార్డులు పంపిణీ చేస్తాం



భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామని అన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాల నుంచి ఉన్న సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించామని, భూ భారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తరువాత వాటిని పంపిణీ చేస్తామని వెల్లడించారు.

భయంకరమైన ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని గతంలో చెప్పామని, భూ భారతిలో నియమనిబంధనలు కఠిన తరం చేశామని, కాస్త ఆలస్యమైనా భూ భారతి వ్యవస్థను మరింత పటిష్ఠంగా రూపొందించి ప్రజలకు పారదర్శక సేవలు అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం ధరణిని బంగాళఖాతంలో వేశామన్న మంత్రి 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించామని స్పష్టం చేశారు. ఐదు రెవెన్యూ గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అభద్రతతో ఉన్న రైతులకు భూ భారతి ద్వారా భద్రత కలిస్తున్నామని అన్నారు. మొదటి విడతలో 3,490 మందిని సర్వేయర్లుగా నియమించామని చెప్పారు. రెండో విడతలో 2,500 మందిని సర్వేయర్లను నియమించనున్నామని, మొదటి విడతలో సర్వేల కోసం 400 రోవర్లను కొన్నామని వివరించారు.

**బీఆర్ఎస్ కావాలనే రాజకీయం చేస్తోంది :**

హిల్ట్ పాలసీపై ప్రతిపక్షాల ఆరోపణలను పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోసిపుచ్చారు. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు నిబంధనల ప్రకారం హిల్ట్ పాలసీ కింద కాలుష్యకారక పరిశ్రమలను ఔటర్ వెలుపలకి తరలిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్?ఎస్? కావాలనే రాజకీయం చేస్తోందని ఆయన ఆక్షిపంచారు. నాటి కేసీఆర్ సర్కార్ హయాంలో వారికి కావాల్సిన అనుయాయులకే భూములను కన్వెర్షన్ చేశారని ఆరోపించారు.

“భూ భారతిలో నియమనిబంధనలు కఠిన తరం చేశాం. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని తయారు చేశాం. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించాం. మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సిక్రెట్ లాకర్లను ఓపెన్ చేశాం. కొన్ని దశాబ్దాల నుంచి ఉన్న సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించాం. భూ భారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశాం. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత భూధార్ కార్డులు పంపిణీ చేస్తాం.”- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

## మునిసిపాలిటీలు విలీనం.. 'డ్రాఫ్ట్' తయారీలో లీనం

-మొదటిపేజీ తరువాయి

జనాభా దాదాపు 1.30 కోట్ల మంది ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. విలీనమైన మునిసిపాలిటీలు సహా జీహెచ్ఎంసీలోని అన్ని వార్డుల్ని డీలిమిటేషన్ చేసే పేపర్ వర్క్ దాదాపుగా పూర్తయింది. విలీనం, వార్డుల పునర్విభజనకు సంబంధించి చట్టపరంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. విలీనమయ్యాక సైతం పరిపాలన వ్యవస్థ వార్డులు, సర్కిళ్లు, జోన్లుగానే ఉంటుంది.

**ప్రస్తుతానికి జీహెచ్ఎంసీ వరకే బడ్జెట్**

ప్రతియేటా రాబోయే ఆర్థిక సంవత్సరానికి దాదాపు నాలుగైదు నెలల ముందుగానే జీహెచ్ఎంసీ (%+నవీజ%) బడ్జెట్‌ను రూపొందించడం ఆనవాయితీ. ప్రస్తుతం కొత్తగా 27 స్థానిక సంస్థలు జీహెచ్ఎంసీలో విలీనమవుతున్నందున వాటిల్లోనూ పనులు చేయాల్సింది జీహెచ్ఎంసీయే. కొత్త బడ్జెట్‌ను పాలకమండలి ఆమోదించిన తర్వాత ప్రభుత్వానికి నివేదిస్తారు. జీహెచ్ఎంసీ పాలకమండలిని ఎన్నుకున్నది జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డుల వరకే. ఇప్పుడు కొత్తగా కలిసే స్థానిక సంస్థలకు నిధులు కేటాయించే అధికారం పాలకమండలికి సాంకేతికంగా లేదు. ఈనేపథ్యంలో ఇప్పటికైతే ప్రస్తుతం జీహెచ్ఎంసీ వరకే కొత్త బడ్జెట్‌కు అధికారులు రూపకల్పన చేశారు.

విలీనమైనవాటికి మరో రకంగా.. కొత్తగా విలీనమయ్యే వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతి పొందడమో, మరో రకంగానో చట్టబద్ధమైన ఇబ్బందుల్లేకుండా కేటాయింపులు చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ప్రస్తుత పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10వ తేదీతో ముగిసిపోతుంది. ఆ తర్వాత తగిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

కొత్త బడ్జెట్‌కు సంబంధించిన కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ప్రారంభం కావడం తెలిసిందే. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురు కానందున, ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో వేచి చూడాల్సిందే. ప్రస్తుతం 27 స్థానిక సంస్థలు కలిసినా జీహెచ్ఎంసీ ఒకటిగానే ఉంటుంది. జీహెచ్ఎంసీని విభజించాలనుకుంటే కొంతకాలం తర్వాతే ఆ పని జరగనుందని సంబంధిత అధికారులు తెలిపారు.

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమం ఈ ప్రాంతం నుంచి ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తు చేశారు. కరీంనగర్‌లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60,000 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డలు యజమానులు అయ్యారు : కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో? భారత రాష్ట్ర సమితి కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని సీఎం సూచించారు. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనేనని గుర్తు చేశారు. వ్యవసాయం అంటే దండగ కాదని, పండగ అని చేసి చూపించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టామని, తెలంగాణ రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారని అన్నారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాని తెలిరారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయని అన్నారు. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యమని, త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

**వారినే సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారినే ఎన్నుకోవాలని సీఎం సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం పని చేసేవారినే సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని తెలిపారు.

“సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ హుస్నాబాద్ నుంచే బహుజన దండు కట్టారు. తెలంగాణ ఉద్యమం ఈ ప్రాంతం నుంచి ఉవ్వెత్తున ఎగసిపడింది. కరీంనగర్‌లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు. రాష్ట్రంలో డిసెంబర్ 3కు ఒక ప్రత్యేకత ఉంది. ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తాం. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తాం. దేశంలో అత్యధికంగా వరిని పడించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు పండుగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతులపై రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు.”- రేవంత్ రెడ్డి, సీఎం

## ప్రధానికి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలతో కలిసి సీఎం రేవంత్ బృందం.. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్‌లను కలిసింది. సదస్సుకు రావాల్సిందిగా కేంద్ర మంత్రులకు ఆహ్వానం అందించింది. ప్రధానితో భేటీ అనంతరం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీల బృందం కలిసింది. రాష్ట్ర రాజకీయాలతో పాటు సదస్సు గురించి వీళ్ల మధ్య చర్చ జరిగినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మాటలు వక్రీకరించొద్దు.. టీ నేతలకు జనసేన స్వీట్ వార్నింగ్

**హైదరాబాద్ :** పల్లె పండుగ 2.0' లో భాగంగా కోనసీమ లోని రాజోలు నియోజకవర్గం లో రీసెంట్ గానే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోన సీమ కొబ్బరి చెట్లను చూసి తెలంగాణ జనాలు దిష్టి పెడుతున్నారు, అందుకే అవి ఎండిపోతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. ఎక్కడ చూసినా దీని గురించే చర్చ. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించాడని , తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని ముందుగా ఃభీూ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇక నేడు తెలంగాణ మంత్రులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి పవన్ కళ్యాణ్ పై తీవ్రమైన విమర్శలు చేస్తూ, నీ సినిమాలను తెలంగాణ లో ఆడనివ్వం, మర్యాదగా క్షమాపణలు చెప్పు అంటూ డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కి ఇలాంటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తాడా లేదా? , క్షమాపణలు చెప్తాడా లేదా అని అనుకుంటున్న సమయం లో కాసేపటి క్రితమే సోషల్

# కంసాన్ పల్లిలో ఉద్రిక్తత..!

**4వ వార్డు అభ్యర్థి ఆత్మహత్య..**

**నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలంటూ కొందరి వేధింపులు..?**

**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సంచలనం**

**కంసాన్ పల్లికి చెందిన బిజెపి మద్దతుదారుడు ఆవశేఖర్ మృతి పై గ్రామస్తుల ఆగ్రహం**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ గ్రామపంచాయతీ ఎన్నికల వేళ అపశృతి చోటుచేసుకుంది. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో అవశేకర్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడడంతో సంచలనంగా మారింది. అవశేకర్ నాల్గవ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో ఇంతలోనే ఆవశేఖర్ రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్న సమాచారం గ్రామాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. రైల్వే పోలీసులు గ్రామస్తులకు అందించిన సమాచారం ప్రకారం రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడని భావిస్తున్న పోలీసులు మృతదేహం వద్ద ఆధార్ కార్డు లభించడంతో అతను కంసాన్ పల్లికి చెందిన ఆవశేఖర్ గా గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందజేశారు. ఆవు శేఖర్ కంసాన్ పల్లి గ్రామ నాలుగో వార్డ్ వార్డు సభ్యుడు పదవికి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. గత నాలుగు రోజులుగా గ్రామంలో కొందరు శేఖర్ ను పోటీ నుండి తప్పుకోవాలని తన నామినేషన్ ఉపసంహరించుకోవాలని కొందరు ఒత్తిడి తీసుకురావడం వేధింపులకు గురి చేశారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నామినేషన్ ఉపసంహరించుకోకపోతే లేనిపోని అవంతరాలు సృష్టించి కేసులు పెడతామని, అమ్మాయిని బలత్కరించినట్లు రేప్ కేసులు కూడా నమోదు చేయిస్తామని శేఖర్ ను కొందరు బెదిరించినట్లు గ్రామస్తులు కొందరు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శేఖర్ గ్రామంలో కొంతమంది వద్ద ఈ విషయం చెప్పి కన్నీరు మున్నీరుగా విలపించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కొంతమంది గ్రామానికి చెందిన వారు తనను నామినేషన్ ఉపసంహరించుకోవాలని చెబుతున్నారని గ్రామ పెద్దల దృష్టికి కూడా తీసుకువచ్చినట్లు చెబుతున్నారు ఈ నేపథ్యంలో శేఖర్ మంగళవారం ఉదయం గ్రామాల్లో కనిపించకుండా పోయాడు. కాసేపటి క్రితం రైల్వే పోలీసులు ఆవ శేఖర్ రైల్వే పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం చెప్పడంతో అది హత్య లేక ఆత్మహత్య అన్న కోణంలో పోలీసులు కూడా దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం రైల్వే పోలీసులు విచారణ జరుపుతున్నారు అదేవిధంగా ఈ మృతి వెనుక రాజకీయ కోణం గ్రామపంచాయతీ ఎన్నికల వ్యవహారం ఉందని ఆరోపణలు వస్తుండడంతో ప్రస్తుతం గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బిజెపి



మద్దతుదారుడిగా చెబుతున్న గ్రామస్తులు ఆవశేఖర్ మరణానికి గ్రామానికి చెందినవారు కొందరు కారణమని విషయాన్ని చెబుతున్నడంతో గ్రామంలో పరిస్థితులు నివురు కప్పిన నిప్పుల మారాయి..

# నాటకీయ పరిణామాలతో అట్టుడుకుతున్న కంసాన్ పలి

ఆవశేఖర్ మృతికి కారకులు ఎవరు..?

సంచలనం రేకెత్తిస్తున్న కంసాన్ పల్లి రాజకీయం

ఆవశేఖర్ ను బెదిరించింది ఎవరు..?

శేఖర్ మృతి వెనుక పరస్పర ఆరోపణల పర్వం

శేఖర్ ను బెదిరించారని చెబుతున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు

ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ నాయకుడు కంది యాదయ్య గౌడ్

రాజకీయంగా ఎదుర్కోలేక తనపై ఆరోపణలు చేస్తున్నారంటూ కంది యాదయ్య గౌడ్ మీడియా ప్రకటన

శేఖర్ కు సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో చక్కర్లు

శేఖర్ ను ఫామ్ హౌస్ కు గత రాత్రి పిలిపించుకున్న కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి వస్తుమందంటూ ఆరోపణలు

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ వేసిన ఓ వార్డు అభ్యర్థి మృతి అనుమానాస్పదంగా మారడంతో నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ సంచలనం రేకెత్తిస్తుంది. కంసాన్ పల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మద్దతుదారుడు ఆవశేఖర్ అనే యువకుడు నాలుగో వార్డుకు నామినేషన్ వేశాడు. అయితే అతని నామినేషన్ను ఉపసంహరించుకోవాలని గ్రామానికి చెందిన కొంతమంది తనపై ఒత్తిడి తెచ్చారని బెదిరింపులకు దిగారని గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండడంతో కథ మలుపు తిరిగింది. అంతకుముందు శేఖర్ మాట్లాడిన ఆడియోలో తనను బెదిరిస్తున్నారని నామినేషన్ ఉపసంహరించుకోవాలని చెబుతున్నారని చెబుతున్న ఆడియో కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ నేపథ్యంలో రాత్రి 11 గంటల సమయంలో చిలకమర్రి రైల్వే పట్టాల వద్ద శేఖర్ మృతదేహం కనిపించడంతో గ్రామంలో అలజడి మొదలైంది. రైల్వే పోలీసులు పట్టాలపై దొరికిన బృదేహాన్ని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఆవ శేఖర్ దని చెప్పడంతో గ్రామంలో విషాదఛాయలు అలుపుకున్నాయి. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కంది యాదయ్య గౌడ్ మరి కొంతమంది బెదిరించారంటూ గ్రామానికి చెందిన మరి కొంతమంది మీడియా ముందు చెప్పడంతో సంచలనం రేకెత్తించింది. అయితే ఈ అంశంపై కంది యాదయ్య గౌడ్ మీడియా ముందు స్పందించారు తనను రాజకీయంగా ఎదుర్కోలేక తనకు అడ్డొస్తున్నాడన్న కక్షతో అమాయకపు వ్యక్తిని బలిపశువు చేసిన కొంతమంది కాంగ్రెస్ నాయకుల తీరు గురించి ఆయన మీడియా ప్రకటన విడుదల చేశారు నాలుగో వార్డ్ బిజెపి అభ్యర్థి ఆవశేఖర్ మృతికి కారకుడు ఆ గ్రామ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి అంటూ అతను గత రాత్రి శేఖర్ ను తన ఫామ్ హౌస్ కు పిలిపించుకున్నాడు అంటూ మీడియా ప్రకటన విడుదల చేశారు. ఆవ శేఖర్ ను చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని దీనిపై పూర్తి విచారణ జరపాలని కంది యాదయ్య గౌడ్ మీడియా ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల వాడి వేడి విమర్శలు తెరపైకి వస్తున్నాయి. శేఖర్ మృతికి మేము కారణం కాదు అంటే మేము కారణం కాదు అంటూ పరస్పర ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. శేఖర్ బలహీనతను కొందరు ఆసరాగా చేసుకొని అతని నామినేషన్ నుండి విత్ డ్రా చేసుకోవడానికి బెదిరింపులకు దిగారు అన్నది మాత్రం వాస్తవం కానీ ఆ బెదిరించింది ఎవరు? ఏం కథ అన్నది పోలీసులు తేల్చాల్సి ఉంది. శేఖర్ మృతితో గ్రామంలో ఉద్విగ్న , ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. శేఖర్ మృతికి కారకులు ఎవరైనా ఉంటారు అసలు శేఖర్ ను కిడ్నాప్ చేశారని మరికొందరు అంటున్నారు. నిన్న శేఖర్ ను



ఎవరు పిలిచి తీసుకువెళ్లారు ఎక్కడికి తీసుకువెళ్లారు అక్కడ ఏం జరిగింది? అతను రైల్వే పట్టాలపై ఎలా వచ్చాడు..? శేఖర్ ది హత్య లేక ఆత్మహత్య? కూడా పోలీసులు నిర్ధారించాల్సిన అవసరం ఉంది. శేఖర్ మృతదేహం ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మార్చురీలో ఉంది. గ్రామస్తులు ఈ ఘటనపై తీవ్ర అగ్రహావేశాలతో ఉన్నారు. రాజకీయాలు ఉంటాయి కానీ ఇలాంటి బెదిరింపులు బ్లాక్మెయిలింగ్ లు సరికావని చెబుతున్నారు. వాస్తవాలు నిగ్గు తేల్చాల్సి ఉంది. ఇదిలా ఉండగా యాదయ్య గౌడ్ ఇచ్చిన ఎలక్ట్రానిక్ మీడియా స్టేట్మెంట్లో బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కూడా టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కే మద్దతు తెలిపాలని చెప్పినట్లు యాదయ్య గౌడ్ ప్రకటించిన వీడియో కూడా హల్చల్ చేస్తుంది..

# సైబర్ నేరాలు మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సు

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన సమావేశం లో తల్లిదండ్రుల ప్రేమ, విద్యార్థులపై గురువులు చూపే అభిమానం ముందు ఏదీ సాటి రాదని గోదావరిఖని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు మానవ అక్రమ రవాణా అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు తెలిసి తెలియక మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరమైన సందేశాలను నొక్కడం ద్వారా వ్యక్తిగత సమాచారం అంతా సైబర్ నేరగాల చేతిలోకి వెళుతుందని కాబట్టి మొబైల్ ఫోన్ లను విచ్చలవిడిగా వాడకూడదని అనవసరమైన మెసేజ్లను నొక్కవద్దని తెలియజేశారు ,అనుకోని సందర్భాలలో మొబైల్ ఫోన్లు సైబర్ నెరగాల చేతిలో పడి బ్యాంకులలో డబ్బులు కాళీ అయినచో వెంటనే 1930 కి ఒక గంటలో సమాచారం అందిస్తే తిరిగి రికవరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు. మొబైల్ వినియోగంలో విద్యార్థులు అవసరమైన వాటికంటే అనవసరమైన విషయాలని ఎక్కువగా చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని, విద్య ఉద్యోగ అవకాశాల వంటి ముఖ్యమైన సమాచారం కొరకు మాత్రమే మొబైల్ ను వినియోగించాలని సూచించారు. మాయమాటలతో విద్యార్థులను నమ్మించి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఈమధ్య కాలంలో ఇటువంటి మిస్సింగ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని కాబట్టి విద్యార్థులు పరాయి వ్యక్తుల పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్లు డి .శంకర్ , కలశాల ఇంచార్జ్



ప్రిన్సిపల్. నాగమల్ల రాజేందర్, సంతోషినికుమారి, కానిస్టేబులు మహేష్, వెంకటకృష్ణ ,నగేష్ ,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు

# ఏన్కూర్ లో ఘనంగాప్రపంచ దివ్యంగుల దినోత్సవం

**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎంఆర్ఓ మరియు మండల విద్యాశాఖ అధికారులతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు ఐఆర్పి స్పెషల్ ఎడికేటర్స్ పాల్గొనడం జరిగినది ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఉద్దేశించి ఎంఈఓ వాసవి దేవి సీనియర్ ఉపాధ్యాయులు రాఘవరావు గారు శ్రీధర్ స్పెషల్ ఎడిటర్ రవి కిరణ్ అరుణ్ మరియు ఐఇఆర్పి సాంబయ్య ముందుగా దివ్యాంగులైన పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేసినారు వీరికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను మండల విద్యాశాఖ అధికారి అయినా వాసవి ఎన్ఏఎన్వి వాసవి దేవి తల్లిదండ్రులకు తెలియజేసినారు అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు ఐ ఆర్ పి స్పెషల్ ఎడ్యుకేటర్స్ తల్లిదండ్రులకు వీరి పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో మరియు వీరు అన్ని రంగాలలో అందరితో సమానమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ పిల్లలకు పరుగు పందెం డ్రాయింగ్ మరియు పాటల పోటీలు నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు



తెలియజేసినారు.

## జనగామ అమ్మ క్యాంటీన్



**సామాన్యుడి అస్త్రం జనగామ** శ్రీ శ్రీమతి రాము, మహిత మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన రాము మహిత గారికి అమ్మ ఫౌండేషన్ టీం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలని తీర్చే మానవత్వాన్ని చాటుకున్నారు అభినందించారు ప్రతి ఒక్కరూ మీ మీ పుట్టినరోజు పెళ్లి రోజు సందర్భంగా ఏదైనా కానీ మీ గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో యువత ప్రజలు ఏకతాటిపై వచ్చి నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలిచి సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగినరసింహులు ,గునిగంటి నర్సింగరావు, ఎండి అఫ్రోజ్, గోల్కొండ శ్రీను, హరీష్ నిరంజన్, తదితరులు పాల్గొన్నారు

## జనగామలోని భవిత స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామలోని భవిత స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి సుచరిత మాట్లాడుతూ అంగవైకల్యం లోపం కాదు మనసులో ఉన్న సంకల్పం, పట్టుదల, ప్రతిభ ముందు ఏదీ అడ్డుకాదు. మీలో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీసి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలి" అని ప్రేరణాత్మక సందేశం అందించారు. అలాగే భరోసా సెంటర్ సిబ్బంది ప్రస్తుత పరిస్థితుల్లో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ తల్లిదండ్రులు పిల్లలను అర్థంచేసుకుని మరింత జాగ్రత్తగా ఉండాలి, కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని వారిలో పెంపొందించాలి, పిల్లలను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇన్చార్జ్ సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి శశి, ఏడి సత్యనారాయణ మూర్తి , ఎంఈఓ శంకర్ రెడ్డి, భరోసా సెంటర్ లీగల్ అడ్వైసర్ దయామణి, కోఆర్డినేటర్ సుధా, డీఎల్ఎస్ఏ డిఫెన్స్ కౌన్సిల్ రవీందర్, ఎంపిపీఎస్ హెడ్ మాస్టర్ రాములు అలాగే స్కూల్ సిబ్బంది, ఐ ఈ ఆర్ పి స్పెషల్ ఎడ్యుకేటర్స్ శోభారాణి మరియు మాన్విత, తదితరులు పాల్గొన్నారు



## కన్నెబోయిన గూడెం గ్రామం నుండి కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లో భారీగా చేరిన నాయకులు



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో మండలం నర్మెట కన్నెబోయిన గూడెం గ్రామం నుండి కాంగ్రెస్ బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన నాయకులు చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడికంటి రాజయ్య కాంగ్రెస్ పార్టీ గౌడ సంఘము నాయకులు జంగోని కర్ణాకర్ గ్రామ బీజేపీ పార్టీ బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు దారావత్ రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ దారావత్ జయరాం కాంగ్రెస్ నాయకులు రాజబోయిన యాకయ్య కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దిండిగాలా కర్ణాకర్ , కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ ఉపాధ్యక్షులు గుడిపెల్లి సదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ సతీష్,బానోత్ శ్రీనివాస్, గుడిపెల్లి యాదగిరి,కాటబోయిన గోవర్ధన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంతి రాజలింగం. మాజీ ఎంపిటిసి బిక్షపతి. గ్రామ శాఖ అధ్యక్షులు ఉచ్చంతల లక్ష్మీనారాయణ బైరగోని శ్రీనివాస్ బానోతు రమేష్. మహమ్మద్ యాకుబ్ పాషా క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అనిల్ కుమార్‌కు ఘన సన్మానం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంటబీ** ఇల్లంతకుంట తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న అనిల్ కుమార్ ని అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని శ్రీయుత తహసిల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. అనిల్ కుమార్ క్రమశిక్షణ, సేవాభావం, ప్రజలకు అందిస్తున్న అనుకరణీయ సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గా జి. గోపాల్ రెడ్డి

**షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ తొలిబోణీ**
**సర్పంచ్ పదవి కోసం ఐదుగురు నామినేషన్**
**నామినేషన్ ఉపసంహరించుకున్న పలువురు నాయకులు**
**ఫోన్లో అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**గోపాల్ రెడ్డికి సీనియర్ జర్నలిస్టుఖాజా పాషా (కేపీ) శు భాకాంక్షలు..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామం సర్పంచ్ గా కాంగ్రెస్ యువ నాయకుడు గోటిక గోపాల్ రెడ్డి ఏక గ్రీవంగా ఎంపికయ్యారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ వేసిన గోపాల్ రెడ్డితో పాటు మరో ఐదు మంది నామినేషన్ వేశారు. మిగతా నాయకులు నామినేషన్ ఉపసంహరించుకోగా బరిలో గోపాల్ రెడ్డి ఒక్కరు నిలిచారు. అయ్యవారిపల్లి సర్పంచ్ గా నామినేషన్ వేసిన వారిని విజేందర్ రెడ్డి, యాదయ్య, వెంకట్ రెడ్డి, పులుసు మామిడి రమేష్ తదితరులు నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా మిగతా నలుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇక బరిలో గోపాల్ రెడ్డి మాత్రమే ఉన్నారు. అధికారులు ఇక లాంచనంగా ప్రకటించడమే తరువాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫోన్లో గోపాల్ రెడ్డికి అభినందనలు, ఆశీస్సులు తెలిపారు. ఘనమైన స్థాయిలో మంచి సేవా కార్యక్రమాలతో ప్రజలను ఆదరించాలని రాజకీయాలు కచ్చితంగా సహకరించినందుకు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు ఏకతాటిపైకి రావడం పోటీ లేకుండా తిరద్వీపం చేయడం లాంటి మంచి ఉద్దేశంతో ముందుకు సాగడం ఐకమత్యానికి నిదర్శనం అని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాల్



రెడ్డికి సీనియర్ జర్నలిస్టు కేపీ కూడా శుభాకాంక్షలు స్వయంగా తెలియజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన నాయకుడు అంజన్ రెడ్డి తదితరులు సంతోషంతో ఆనందభాష్పాలు తెలియజేశారు..

# యువశక్తిని చంపేస్తారా
# హత్యా రాజకీయాలు చేస్తారా..

**ఆవుల శేఖర్ మృతి పై విచారణ జరిపించాలి..**
**యువతను రాజకీయాల వైపు ప్రోత్సహించాలి..**
**షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**
**దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా ఎంపీ డీకే అరుణ, తాను డీసీపీని, రైల్వే పోలీసులను కోరాను**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** యువశక్తి రాజకీయాల్లో ఉంటే గ్రామీణ స్థాయిలో ప్రగతి జరుగుతుంది.. అలాంటి యువశక్తిని ప్రోత్సహించాల్సింది పోయి బెదిరింపులతో పొట్టన పెట్టుకోవడం దారుణమని షాద్ నగర్ బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఆవ శేఖర్ మరణం పై అయిన స్పందించారు. అతని మృతదేహాన్ని పాలమూరు జిల్లా హాస్పిటల్ మార్చ్యురులో చూసి చూసి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ బిజెపి మద్దతుతో ఆవ శేఖర్ గ్రామంలోని నాలుగో వార్డ్ నుంచి పోటీ చేయాలనుకున్నాడని, కానీ అదే వార్డు నుంచి పోటీ చేస్తున్న కంది యాదయ్య గౌడ్ అనే వ్యక్తి బెదిరింపులకు తట్టుకోలేకనే అతను మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని ఆయన వివరించారు. ఇటీవలనే తాను గ్రామానికి వచ్చానని ఇక్కడ పరిస్థితిని పరిశీలించి నాయకులతో మాట్లాడానని అన్నారు. అంతలోనే ఇలాంటి దారుణం జరగడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. చిన్న వయసులో రాజకీయాల వైపు ఆకర్షితుడై డబ్బులకు లొంగకుండా నాయకుడిగా ఎదగాలనుకున్న 24 ఏళ్ల యువకుడిని తమ రాజకీయాల కోసం పొట్టన పెట్టుకోవడం ఘోరమన్నారు. నాయకులు యువతను రాజకీయాల్లోకి రానీయకుండా తాము మాత్రమే ఏలాలనుకోవడం న్యాయం కాదన్నారు. పార్టీలు ఏవైనా యువతను స్వచ్ఛందంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఆయా పార్టీల అగ్ర నాయకులపై ఉందన్నారు. ఇలాంటివి




పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా ఎంపీ డీకే అరుణ, తాను డీసీపీని, రైల్వే పోలీసులను కోరమన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేదాకా మృతుని కుటుంబ సభ్యులకు బిజెపి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు..

# శేఖర్ ను ఇద్దరు బైక్ పై ఎక్కించుకొని వెళ్లారు..

**ప్రత్యక్ష సాక్షి శేఖర్ తల్లి కవిత**
**కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య దీనికి కారణం**
**శేఖర్ తండ్రి ఆవ వెంకటయ్య వెల్లడి**
**కంది యాదయ్య గౌడ్ బెదిరించడంతోనే నా తమ్ముడు చనిపోయాడు**
**శేఖర్ సోదరుడు బాలరాజ్**
**యాదయ్య గౌడ్ అరాచకాలు ఎక్కువే**
**గ్రామ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి**
**కంది యాదయ్య గౌడ్ బెదిరిస్తున్నాడని నాతో శేఖర్ చెప్పాడు**
**మరో ప్రత్యక్ష సాక్షి గ్రామస్థుడు చేన్నయ్య**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** శేఖర్ ను నిన్న ఇద్దరూ బైక్ పై ఎక్కించుకొని వెళ్లారు.. ఆ తర్వాత శేఖర్ తిరిగి రాలేదు రాత్రి శేఖర్ చనిపోయాడని చెప్పారని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన మృతుడు ఆవశేఖర్ తల్లి కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె బుధవారం మీడియాతో మాట్లాడారు. తన కొడుకు శేఖర్ ను పోటీ నుండి తప్పుకోవాలని టిఆర్ఎస్ వాళ్ళు వచ్చి బలవంత పెట్టారని ఒక లక్ష రూపాయలు ఇస్తాము పక్కకు తప్పుకోవాలని చెప్పారని దానికి శేఖర్ ఒప్పుకోలేదని కవిత తెలిపారు. మళ్లీ వాళ్లే వచ్చి నీకు ఓట్లు రావు పక్కకు తప్పుకోవాలని చెప్పినట్లు కవిత చెప్పారు. 10 ఓట్లు వచ్చిన సరే ఓడిపోయినా సరే రాజీ పడనని శేఖర్ చెప్పాడని అయితే దీనికి రాజకీయ వచ్చిన వాళ్ళు టిఆర్ఎస్ నాయకులు ఇంత జిద్దు పడితే నీ సంగతి చూస్తామని తన ముందరే బెదిరించారని తల్లి కవిత ఆరోపించారు. తన కొడుకు మృతి ఎలా జరిగిందో దీని కారణమైన వారికి కూడా అలాంటి చావే రావాలని ఆమె మీడియాతో పేర్కొంది. కంది యాదయ్య గౌడ్ కారణం తన కొడుకు శేఖర్ మృతికి గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య కారణమని మృతుడు శేఖర్ తండ్రి ఆవ వెంకటయ్య మీడియాకు తెలిపారు. తన కొడుకు శేఖర్ మా కుటుంబానికి తెలియకుండానే నామినేషన్ వేశాడని గ్రామంలో టీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు చెబితేనే తమక విషయం తెలిసిందని వెంకటయ్య పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ తన కుమారుని వేధించాడని నామినేషన్ వెనక్కి తీసుకోవాలని బెదిరించాలని తండ్రి వెంకటయ్య వాపోయాడు. దీనికి కారణం కంది యాదయ్య గౌడ్ అతని అనుచరులు అని పేర్కొన్నారు. నా తమ్ముడు అందుకే చనిపోయాడు శేఖర్ నా తమ్ముడని గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య బెదిరింపులతోని చనిపోయాడని ఈ విషయం తనకు స్వయంగా శేఖర్ ఫోన్ చేసి చెప్పాడని అతని సోదరుడు బాలరాజ్ మీడియాకు తెలిపారు. నిన్న ఫోన్ చేసి నన్ను యాదయ్య గౌడ్ బెదిరిస్తున్నాడని ఫోన్ ద్వారా చెప్పాడని దీనికి తాను ధైర్యం చెప్పానని ఇంతలోనే తన సోదరులు శేఖర్ కు ఇలా జరుగుతుందని ఊహించలేదని భూములకు సంబంధించిన అరాచకాలు యాదయ్య గౌడ్ ఎక్కువగానే ఉన్నాయని తను తప్పులు చేసి మందిపై ఆ తప్పును వేయడం సరికాదని గ్రామ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి తెలిపారు. మీడియాతో అరాచకాల గురించి ఎవరిని అడిగినా చెబుతారని నరేందర్ రెడ్డి తెలిపారు. శేఖర్ చెన్నయ్య అనే ఇద్దరు బెదిరిస్తున్నాడు అని చెప్తే తాను పోలీసుల ప్రొటెక్షన్ ఏర్పాటు చేయిస్తానని స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనాలని చెప్పినట్టు తెలిపారు. తన ఫామ్ హౌస్ వద్దకు వచ్చి తనకు వస్తున్న బెదిరింపుల గురించి చెప్పిన విషయం వాస్తవమేనని అయితే దీనిని రాజకీయంగా యాదయ్య




యాదయ్య గౌడ్ గతంలో ఉపసర్పంచ్ గా ఉన్నారని మళ్లీ ఉప సర్పంచ్ గా గెలిచి తన అరాచకాలను అక్రమాలను కొనసాగించేందుకు నిర్ణయించుకున్నాడని అందుకే శేఖర్ అడ్డు తొలగించుకుంటే సునయాసంగా గెలిచి తను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని పథకం ప్రకారం శేఖర్ చావుకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమయ్యాడని నరేందర్ రెడ్డి మీడియాకు తెలిపారు. శేఖర్ నాతో చెప్పాడు.. శేఖర్ నాతో వచ్చి తన బాధ పంచుకున్నాడు తనను గ్రామానికి చెందిన యాదయ్య గౌడ్ మరికొంతమంది అనుచరులు బెదిరిస్తున్నారని చెప్పడంతో తాను అతని వద్దకు వెళ్లి ఏం భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పినట్లు గ్రామానికి చెందిన చెన్నయ్య మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తనకు ఎవరితో శత్రుత్వం లేదని తాను ఇతర విషయాలు చెప్పాల్సిన అవసరం లేదని ఉన్న వాస్తవం చెబుతానని చెన్నయ్య స్పష్టం చేశారు. శేఖర్ యాదయ్య బెదిరింపుల గురించి చెప్పాడని పేర్కొన్నారు. తానే అతనిని బైక్ పై ఎక్కించుకొని నరేందర్ రెడ్డి పటేల్ ప్రస్తావించగా నరేందర్ రెడ్డి ధైర్యం ఇచ్చి పోలీసులను ఆశ్రయిద్దాం రేపు రమ్మని చెప్పాడని ఆ తర్వాత తాము వెళ్ళిపోయామని శేఖర్ ఏమయ్యాడో గ్రామంలో మరుసటి రోజు ఏం జరిగిందో తెలియదని పేర్కొన్నారు. ఎవరు చేసినా తప్పు తప్పేనని యాదయ్య గౌడ్ బెదిరింపుల వల్లే శేఖర్ చనిపోయాడని చెన్నయ్య మీడియాకు తెలిపారు..

# జమ్మికుంట దివ్యాంగుల సంఘంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కేక్ కట్ చేసి దినోత్సవాన్ని జరుపుకున్నారు. సంఘ అధ్యక్షులు శనిగారపు రమేష్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వ పథకాలు మరింతగా అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, వైకల్యం 40 శాతం పైబడిన వారికి స్కూటీ, బ్యాటరీ సైకిళ్లు అందించాలని కోరారు. అలాగే దివ్యాంగులకు నెలకు 6,000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి ముత్యాల రంగయ్య, వనపర్తి సాంబయ్య, పొన్నాల రాజయ్య, బండి రవి, మార్త కొమరయ్య, లక్ష్మీనారాయణ, మాచర్ల రమేష్, పేరుకు భాస్కర్, కావిడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామలో శ్రీకాంతా చారి 16.వ.వర్ధంతి.




**సామాన్యుడి అస్త్రం జనగామ** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సంధర్భంగా జనగామ జిల్లా కేంద్రం చౌరస్తాలో బిసి జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా అధ్యక్షురాలు గంగాభవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ శ్రీకాంతాచారి త్యాగానికి తెలంగాణ సిద్దించి దశాబ్ది దాటినా సరియైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేసారు. అమరుల బలిదానాల మీద స్వరాష్ట్రం ఏర్పడి ప్రభుత్వాలు మారాయి కానీ అమరుల కుటుంబాలకు న్యాయం జరగలేదు, శ్రీకాంతాచారి పేరును ఏ నిర్మాణానికి కానీ సంస్థకు గానీ ప్రభుత్వం నామకరనం చేయకపోవడం బాదాకరం అన్నారు. కవులు కళాకారుల జెఏసి ప్రతినిధి అయిలా సోమనర్సింహాచారి మాట్లాడుతూ శ్రీకాంతాచారి జయంతి వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా చేపట్టి ఏదేని యూనివర్సిటీకి శ్రీకాంతాచారి పేరు పెట్టి, అన్ని జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ లలో జయశంకర్ సార్ శ్రీకాంతాచారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. నారోజు రామేశ్వరాచారి మాట్లాడుతూ శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కి ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించి ప్రాదాన్యతకలిగిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉధ్యమనాయకులు వలబోజు చక్రపాణి, చెల్లోజు నవీన్, సోమేస్వర్, అభి, చెన్నోజు ఆంజనేయులు, కృష్ణ,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు

## సామాన్యుడి అస్త్రం జనగామ



**జనగామ డిసిసి అధ్యక్ష పదవి నియామకపత్రం అందుకున్న శ్రీమతి ధన్వంతి లకావత్..**
హైదరాబాద్: గాంధీ భవన్ లో నిన్న జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా జనగామ జిల్లా నూతన డిసిసి అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని అందుకున్న శ్రీమతి ధన్వంతి లకావత్, ఈ సందర్భంగా జనగామ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందాలని, ఓటు చోరీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జిల్లాలో పార్టీ బలోపేతం చేయుటకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి కార్యకర్తలకు సమన్వయం చెయ్యకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నూతన అధ్యక్షులకు కాంగ్రెస్ అధిష్టానం సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధన్వంతి లకావత్ పార్టీ అధ్యక్షులకు, పార్టీ ఇంచార్జ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.. జనగామ జిల్లా డిసిసి

## ముఖ్యమంత్రి పర్యటనలో దళితబంధు సాధన సమితి సభ్యుల అరెస్ట్

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** అక్రమ అరెస్టులు ఆపాలని సమితి డిమాండ్ హుస్నాబాద్‌కు ముఖ్యమంత్రి పర్యటన జరగడంతో హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళితబంధు సాధన సమితి సభ్యులు అయిన కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, కోడెపాక రక్షిత్, అకినపల్లి ఆకాష్ లను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.




నియోజకవర్గంలో దళితబంధు గ్రౌండింగ్ ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుండగా, ప్రభుత్వం పై ఎటువంటి ఆందోళనలు లేదా కార్యక్రమాలు నిర్వహించకపోయినా, ఇలా చీటికీ మాటికీ అరెస్టులు చేయడం తగదని సాధన సమితి తీవ్రంగా ఖండించింది. అక్రమ అరెస్టులు కొనసాగితే రానున్న రోజుల్లో దళితులతో కలిసి మళ్లీ రోడ్డు మీదకు వచ్చి ప్రభుత్వంపై పోరాటం పునఃప్రారంభిస్తామని హుజురాబాద్ నియోజకవర్గ దళితబంధు సాధన సమితి ఇంచార్జ్ కోలుగూరి సురేష్ హెచ్చరించారు.

## సిపిఎం బలపర్చిన అభ్యార్థులను ఆదరించండి

**గ్రామాల అభివృద్దే ద్యేయంగా కృషి చేస్తాం**
**నీతివంతమైన పాలనకు చేయూతనివ్వండి**
**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఎం బలపర్చిన అభ్యర్థులను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్దే ద్యేయంగా పని చేస్తామని అన్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. నీతివంతమైన పాలనకు, నీతీ, నిజాయితీ గల సిపిఎం పార్టీ అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు,నైనారపు నాగేశ్వరరావు.

# విజయవంతంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) "మహాధర్నా"

- వందలాదిగా తరలి వచ్చిన జర్నలిస్ట్‌లు.. - సమస్యలు పరిష్కరించక పోతే పోరాటం తీవ్రతరం చేస్తాం
- చలో హైదరాబాద్ కు రంగారెడ్డి జిల్లా నుండి భారీగా తరలిన జర్నలిస్టులు
- ధర్నా కార్యక్రమం విజయవంతం చేసిన జర్నలిస్టులకు ధన్యవాదములు.కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సలీమ్, సత్యనారాయణ













**అస్త్రం, హైదరాబాద్ :** ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమిస్తామని రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా, కార్యదర్శిసత్యనారాయణ లు అన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, ఎల్బీనగర్ మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామన్నారు. నూతనంగా జర్నలిస్టులకు అక్రీడేషన్లు, హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వృత్తి కమిటీలు నియమించాలని చిన్న మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టుల నినాదాలతో దద్దరిల్లిన నగరం.**
జర్నలిస్ట్ నినాదాలతో హైదరాబాద్ మహా నగరం దద్దరిల్లింది. సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ పిలుపుకు మంచి స్పందన వచ్చింది. రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు. జిల్లా తో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ కార్ల ర్యాలీతో మాసబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు...ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులకు వారు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకుల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశభావం వ్యక్తం చేశారు.

# తొలి విడత ఏకగ్రీవాలు లెక్క తేలింది


## వికారాబాదలో 16.. జగిత్యాలలో ఒకటి

హైదరాబాద్

తొవిడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వ ముగిసింది. ఈక్రమంలో తొలి విడతలోని మొత్తం పంచాయతీల్లో 5 సర్పంచి, 133 వార్డు స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. అలానే 129 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. ఏకగ్రీవాల్లో ఆదిలాబాద్ అత్యధికంగా 30 సర్పంచ్ స్థానాలతో ప్రథమ స్థానంలో ఉంది. ఇదిలా ఉంటే తొలి విడతలో భాగంగా 133 వార్డులకు నామినేషన్ దాఖలు కాలేదు. ఇక మిగిలిన 37,179 వార్డులకు 85,428 మంది నామినేషన్లు వేశారు. తొలి విడత నామినేషన్ల పరిశీలన పూర్తయిందితెలంగాణ పంచాయతీ ఎన్నికల హాడావుడి మొదలైంది. ఈక్రమంలో తొలి విడత పంచాయతీలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక తొలి విడతలో భాగంగా 4,236 పంచాయతీలకు, 37, 179 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించి నామినేషన్ల పర్వ ముగిసింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా 5 పంచాయతీలకు, 133 వార్డులకు ఎన్నికలు జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. కారణం ఇక్కడ నామినేషన్లు వేయలేదు.తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక వివరాలు వెల్లడించింది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 5 సర్పంచ్ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎస్ఈసీ తెలిపింది. అలాగే 133 వార్డుల్లోనూ పోటీకి ఎవరూ ముందుకు రాలేదని.. ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 37, 440 వార్డులకు గాను 133 మినహా మిగతా 37,179 స్థానాలకు.. 85,428 మంది నామినేషన్లు వేశారు.తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 4,236 పంచాయతీల్లో.. 5 మినహా మిగతా 4,231 సర్పంచ్ స్థానాలకు గాను 22,330 మంది నామినేషన్లు వేశారు. ఇదిలా ఉంటే.. 129 సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు వేయడంతో అవి ఏకగ్రీవం కానున్నాయి. నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత ఈ వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించింది.ఈ నెల 3వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి గడువు ఉంది. అలానే రెండో విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారంతో ఈ గడువు ముగిసింది. ఇక తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 129 సర్పంచి స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఏకగ్రీవాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు.సర్పంచ్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పంచాయతీల విషయానికి వస్తే.. ఆదిలాబాద్ జిల్లా అత్యధిక ఏకగ్రీవాలతో ప్రథమ స్థానంలో ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో ఏకంగా 30 చోట్ల ఒక్కొక్కరే నామినేషన్లు వేశారు. ఆ తర్వాత స్థానాల్లో వికారాబాద్ (16), నిర్మల్ (9), కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నారాయణపేట, సిద్ధిపేట, నిజామాబాద్ 6 చొప్పున ఉన్నాయి. ఇక కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో 5 చొప్పున ఏకగ్రీవాలయ్యాయి. ఆ తర్వాత ఖమ్మం, రంగారెడ్డి (4), నాగర్ కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి (3), వరంగల్, మంచిర్యాల, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, (2), ఉమ్మడి వరంగల్‌లోని నాలుగు గ్రామాలు, జగిత్యాలఒక్కొక్కటి చొప్పున ఏకగ్రీవం అయ్యాయి.

## సర్వే నం. 44లో అక్రమ భవనాలను సీజ్



**అస్త్రం, మియాపూర్ :** మియాపూర్ డివిజన్ లో మక్తా మహబూబ్ పేట్ లోని సర్వే నం. 44లో పర్మిషన్ లేకుండా నిర్మాణం జరుగుతున్న ఐదు అంతస్తుల రెండు భవనాలను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు, దీనికి మేము హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని ముకుద్ దాసు సోనీ తెలిపారు.అంతేకాకుండా అదే సర్వే నెంబర్ పరిధిలో ఇంకా అనేక అక్రమ భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. పర్మిషన్ లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే ఐదు, ఆరు అంతస్తులు మాత్రమే కాకుండా 100 గజాల్లో ఏడు అంతస్తుల వరకు భవనాలను నిర్మిస్తూ, తక్కువ ధరలకు ప్రజలను మోసం చేస్తున్న కేసులు ఉన్నాయని అన్నారు.హైకోర్టు డివిజన్ బెంచ్ ఇప్పటికే సర్వే నం. 44లో ఎలాంటి కొత్త నిర్మాణాలు చేపట్టరాదు అని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.మా అభ్యర్థన ఇప్పటికే రెండు భవనాలను సీజ్ చేసినట్లే, మిగతా అక్రమ భవనాలను కూడా తక్షణమే సీజ్ చేసి, కట్టడాలను ఆపాలని అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మళ్లీ సెంటిమంట

హైదరాబాద్

తెలంగాణ నేతలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విరుచుకుపడుతున్నారు. ఆయన క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు ఈ డిమాండ్ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు దానిని కొనసాగిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై సంచలన ఆరోపణలు చేశారు. పవన్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వమని.. అనుమతి సైతం నిలిపివేస్తామని హెచ్చరించారు. అసలు పవన్ కళ్యాణ్ కు రాజకీయాలే తెలియని తేల్చేశారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అయితే నిజంగా వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై కోపంతో ఈ వ్యాఖ్యలు చేశారా? లేకుంటే బి ఆర్ ఎస్ ఈ విషయంలో ముందంజలో ఉందని భావించి చేశారా? అన్నది తెలియాల్సి ఉంది. మొన్నటి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఒక వ్యాఖ్య ఆయన నోటి నుంచి వచ్చింది. అదే ఇంతటి వివాదానికి కారణం అయింది. యధాలపంగా వ్యాఖ్యలు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్ర జలాలు మూలంగా కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయి. పచ్చటి తోటలు సైతం ఖాళీ అయి అంద విహీనంగా కనిపిస్తున్నాయి. స్థానిక రైతుల విన్నపం మేరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ తోటలను పరిశీలించారు. ఈ క్రమంలోనే కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో కోనసీమ లాంటి అందమైన ప్రదేశం ఉండకపోవడంతో అక్కడి ప్రజలు ఎప్పుడూ బాధపడుతుంటారని.. ఆ దిష్టి తగిలినట్లు ఉందని అర్థం వచ్చేలా మాట్లాడారు. పవన్ కళ్యాణ్ సానుకూల దృక్పథంతోనే ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పై ఎటువంటి వ్యతిరేక భావనతో వీటిని చేయలేదు.


## "మేక్ దెమ్ షైన్"తో గ్రామీణ బాలలకు వెలుగు



**అస్త్రం, హైదరాబాద్:** జీవవిజ్ఞాన రంగంలో ఉన్న ప్రముఖ సంస్థ 'బేయర్' గ్రామీణ బాలల విద్యా అభివృద్ధి కోసం కొత్త సామాజిక కార్యక్రమం "నాటివో %-% మేక్ దెమ్ షైన్" ను ప్రారంభించింది. రైతు కుటుంబాల పిల్లలకు నేర్చుకునే అవకాశాలను కల్పించి, వారు తమ ప్రతిభను వెలికి తీసుకునేలా చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఎక్కడ జన్మించినా ప్రతి చిన్నారికి తన సామర్థ్యాన్ని తెలుసుకునే హక్కు ఉన్నదనే నమ్మకమే ఈ కార్యక్రమానికి ప్రేరణ. గత పదిహేనేళ్లుగా 'నాటివో' అనే శిలీంధ్రనాశిని రైతుల విశ్వాసాన్ని సంపాదించింది. నాణ్యమైన పంట రక్షణ అందిస్తూ లక్షలాది ఎకరాల్లో మంచి దిగుబడికి దోహదపడింది. ఇప్పుడీ కార్యక్రమం ద్వారా నాటివో తన బాధ్యతను పంటలకే పరిమితం చేయకుండా, రైతుల పిల్లల భవిష్యత్తు వెలిగించే దిశగా అడుగులు వేస్తోంది. నాటివో సంచిని కొనుగోలు చేసిన ప్రతీసారి, దాని ద్వారా వచ్చిన కొంత మొత్తాన్ని గ్రామీణ బాలల విద్య%-%స్వావలంబన కోసం వినియోగిస్తారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం వేగంగా మారుతున్న తరుణంలో గ్రామీణ యువతకు నేర్చుకునే అవకాశాలు తక్కువ. ఈ లోటును తీర్చేందుకు "మేక్ దెమ్ షైన్" కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమం పిల్లల్లో సృజనాత్మకత, ఆలోచన శక్తి, నాయకత్వం పెంపొందించేందుకు కావలసిన అనుభవాత్మకమైన బోధనను అందిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ప్రోటోవిలేజ్ వద్ద ఇంటిగ్రేటర్ ఫౌండేషన్ తో భాగస్వామ్యంగా అమలు చేస్తున్నారు. మొదటి దశలో వందమంది గ్రామీణ పిల్లలు రెండు వారాల పాటు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. పిల్లల భావోద్వేగ స్థిరత్వం, స్వీయ అవగాహన కోసం యోగా మరియు అనుసంధాన బోధనతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం, తరువాత వ్యవసాయం, జీవవర్గ శాస్త్రం, గ్రామీణ అవసరాలకు అనుగుణమైన శాస్త్రీయ పాఠాలతో కొనసాగేలా రూపొందించారు. చివరగా నాయకత్వం, ధైర్యం పెంపొందించే క్రీడా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. పాఠశాల మార్కులకే కాకుండా, పిల్లల వ్యక్తిత్వ నిర్మాణం దిశగా నడిచే ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోటోవిలేజ్ వార్షిక ఉత్సవంలో సత్కరించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో దీర్ఘకాలంగా వరి రైతులతో సంబంధాలు కొనసాగిస్తున్న నాటివో, ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ గ్రామ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టే అవకాశం కల్పిస్తోంది. ప్రతి కొనుగోలు, ఒక గ్రామీణ బాలుడి కొత్త అభ్యాస ప్రయాణానికి దారితీస్తుంది.

## కాలనీ మధ్యలో వైన్‌షాప్ కోసం అక్రమ నిర్మాణం






**అస్త్రం, శేరిలింగంపల్లి :** కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్ మధ్యలో అక్రమంగా వైన్‌షాప్ నిర్మాణం సాగుతుండటంతో కాలనీవాసులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ హృదయభాగంలోని ఖాళీ స్థలంలో బగ్గ వైన్స్ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణం మొదలుపెట్టిందని వాసులు ఆరోపించారు. ఈ చర్యతో జోనింగ్ నిబంధనలు, భవన నిర్మాణ నియమాలు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. జనసంచారం అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పాఠశాలలు, ఇళ్లు, పిల్లలు మహిళలు నిరంతరం తిరిగే మధ్యలో వైన్‌షాప్ నిర్మాణం ప్రజల భద్రతకు ముప్పుగా మారుతుందని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డేకు వినతిపత్రం అందజేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "అనుమతులు లేకుండానే రాత్రింబవళ్లు పనులు సాగుతున్నాయి. నిబంధనలు పాటించాలన్న కనీస బాధ్యత కూడా కనిపించడం లేదు" అని వాసులు విమర్శించారు. బగ్గ వైన్స్‌కు ఈ ప్రాంతంలో దుకాణం స్థాపించేందుకు అనుమతులున్నాయా లేదో అధికారులు వెంటనే పరిశీలించాలన్నారు. అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, ఇప్పటివరకు చేసిన నిర్మాణాన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అక్రమాలను అరికట్టాల్సిన శాఖలే స్పందించకపోవడంతో కాలనీలో అసంతృప్తి పెరుగుతోంది.

## మియాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కోసం కమిషనర్‌ను కోరిన ఉప్పలపాటి శ్రీకాంత్




**అస్త్రం, మియాపూర్ :** డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని బుధవారం ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన నాలల విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని , పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు, అలాగే రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలని ,మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణం,చెరువుల సుందరీకరణ,పార్కుల అభివృద్ధి, కాలనీలలో విధి దీపాల సమర్థవంతమైన ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక వనతులు అందించడంలో ఎక్కడా రాజీ పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.దీనిపై జిహెచ్ఎంసి కమిషనర్ సానుకూలంగా స్పరందించారని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు.

# అడ్డంకులను అధిగమించే సంకల్పం దివ్యాంగుల జోష్కు సింగరేణి సలాం

ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్

**సామాన్యుడి మణుగూరు:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో బుధవారం నాడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. దివ్యాంగుల ప్రతిభను వెలికితీయడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ వేడుకను ఉత్సాహభరితం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ... “అంగవైకల్యం అనేది అడ్డంకి కాదు, సంకల్పం ఉన్న చోట అవకాశాలు అంతులేవు. దివ్యాంగులు తమ ధైర్యం, పట్టుదలతో ప్రతి రంగంలో ఉజ్జ్వల విజయాలు సాధిస్తున్నారు. అలాంటి వారిని ప్రోత్సహించడం సమాజంగా మన అందరి బాధ్యత” అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అలాగే వారు ప్రసంగిస్తూ.. దివ్యాంగ పిల్లలు ఉద్యోగం, విద్య, క్రీడలలో సమాన గౌరవం పొందాలంటే కుటుంబాలు, ఉపాధ్యాయులు మరియు సమాజం కలసి



పనిచేయాలి. సింగరేణి సంస్థ ప్రతి ఏడాది దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అర్థవంతంగా జరుపుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంతోష్ నగర్ శ్రీ సత్య సాయి దివ్యాంగుల పాఠశాల, సింగరేణి పాఠశాల, బాంబే కాలనీ ఎక్సలెంట్ స్కూల్ తదితర పాఠశాలల విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లల జోష్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం




అధికారులు దివ్యాంగ పిల్లలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని వారికి మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి.మధన్ నాయక్, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, శ్రీ సత్యా సాయి దివ్యాంగుల పాఠశాల నిర్వాహకులు, సేవ సెక్రటరీ షాకిర బేగం మరియు సేవ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజ రాణి జన్మదిన వేడుకలు హుకుంపేటలో

- ఘనంగా జరిగింది

**సామాన్యుడి అల్లూరి :** అరుకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజ రాణి జన్మదినం పురస్కరించుకొని హుకుంపేట మండల కేంద్రంలో వైఎస్ఆర్సీపీ నాయకత్వం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మండల నాయకులు కేక్ కట్ చేస్తూ “జై తనూజమ్మ” నినాదాలతో కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. వేడుకల్లో హుకుంపేట మండల అధ్యక్షుడు పాంగి అనిల్, మండల ఉపాధ్యక్షుడు కాకరి వెంకటరావు, అల్లూరి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఒంటూబు శామ్యూల్, సీనియర్ నాయకులు మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మాజీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, అరుకు మాజీ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ సివేరి కొండలరావు, మాజీ, పి ఏ సి ఎస్,చైర్మన్ కిల్లో రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ కొర్రా కాసులమ్మ, తడిగిరి



ఎంపీటీసీ పరధాని భీమలింగేశ్వరరావు, రాప సూపర్ ఎంపీటీసీ కోరాబు వెంకట్, కొంతేలి మాజీ సర్పంచ్ జన్ని సింహాచలం, మాజీ ఎంపీటీసీ కంబిడి చిన్నబ్బి, అడ్డుమండ సర్పంచ్ గుమ్మా శ్యాం సుందరరావు, కొట్నాపల్లి సర్పంచ్ కాకరి బొంజుబాబు, సంతారి సర్పంచ్ పాడి అప్పలనాయుడు, సూపర్ సర్పంచ్ పాటి చిన్నయ్య, సూపర్ సర్పంచ్ కొప్పుల లక్ష్మయ్య, మండల జనరల్ సెక్రటరీ పాంగి వెంకటేశ్వర్లు, భారమోసి మాజీ



సర్పంచ్ ,రాజారావు పాల్గొన్నారు. అలాగే హుకుంపేట సోషల్ మీడియా ప్రతినిధి కొండకించంగి కోటిబాబు, సీనియర్ నాయకులు పద్మారావు, లింగమూర్తి, వెంకటరావు, గురుమూర్తి, సంజీవ్, బాలన్న, నాగేష్, సూరిబాబు, శ్రీను, మత్యరాజు, అశోక్ కుమార్, జన్ని.సింహాచలం.వెంకటేశ్వర్లు, కృష్ణారావు తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమం పూర్తిగా ఉత్సాహభరితంగా సాగగా, నాయకులు డాక్టర్ తనూజ రాణికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

జగిత్యాల : నామినేషన్ల కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సంబంధించి 6 మండలాల్లోని గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్ 119 స్థానాలకు, 1088 వార్డు స్థానాలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రం, చిల్వకోడూర్, తిరుమలాపూర్ గ్రామాల్లో మరియు పెగడపెల్లి మండలం నంచర్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగు విధంగా ఏర్పాట్లు మరియు అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు



తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు.

ఈ సందర్శనలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి,గొల్లపెల్లి, పెగడపెల్లి ఎమ్మార్వోలు మాజీద్, ఆనంద్ కుమార్, ఎంపీడీవోలు రవీందర్, ప్రేమ్ సాగర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం సందర్శించారు.ఈ సంధర్భంగా మంత్రి స్వామివారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.కోనసీమలో విపత్తు సంభవిస్తే తెలంగాణకు ఏం సంబంధం అంటూ చేసిన వ్యాఖ్యలు బాధాకరం. ఇరువు రాష్ట్రాల మధ్య సౌహార్దం, సోదరభావం నెలకొన్న సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడటం సరైంది కాదు. తెలంగాణ గురించి మాట్లాడేటప్పుడు పరస్పర గౌరవం పాటించడం అవసరం అని మంత్రి విమర్శించారు.అలాగే పవన్ కళ్యాణ్ తప్పనిసరిగా బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.మీ సినిమాలను తెలంగాణ ప్రజలు అపారంగా ఆదరించారు. కళాకారులకు రెండు రాష్ట్రాల ప్రజలు చూపే ప్రేమకు సరిహద్దులుండవు. అలాంటి అభిమానుల మనసుకు నొప్పించే వ్యాఖ్యలు



చేయడం తగదు” అంటూ మంత్రి మండిపడ్డారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయానికొస్తే ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రాంతాల వారీగా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## ఇల్లందకుంట మండలంలో బీఆర్ఎస్ పార్టీకే బిగ్ షాక్!



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** బుజునూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఇల్లందకుంట మండలంలో సర్పంచ్ పోరుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే పావులు కదుపుతోంది. ఈ క్రమంలో బుజునూర్ గ్రామంలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో బుజునూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం తిరుపతి గౌడ్, యాదవ సంఘం అధ్యక్షుడు ఆరె తిరుపతి, హమాలీ సంఘం అధ్యక్షుడు తెడ్ల కుమార్, అలాగే జిలుక సరోజన, అనిల్, కాంతయ్య, కుమారస్వామి, రజినీకుమార్, సమ్మయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ప్రణవ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ం “ఇల్లందకుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలంగా నిలుస్తోంది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం. గ్రామాల అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం” అని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బుజునూర్ గ్రామ సీనియర్ నాయకులు సరిగొమ్ముల సదానందం, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ లిటరసీ డే



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని పట్టణ స్థానిక మార్కండేయ కాలనీ లో భాను మల్టీమీడియా ఇనిస్ట్యూట్ కంప్యూటర్ లిటరసీ డే సందర్భంగా భాను మల్టీమీడియా ఇనిస్ట్యూట్ 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు కంప్యూటర్ పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు కంప్యూటర్ నేర్చుకోవడం తో ఎన్నో ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని అలాగే 23 సంవత్సరాలు గా వేలాది మంది స్టూడెంట్స్ కి శిక్షణ అందిస్తూ ఎంతో మంది ఉద్యోగ అవకాశాలు కు వేదికగా భాను మల్టీమీడియా ఇనిస్ట్యూట్ నిలిచింది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో భాను మల్టీమీడియా ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ఎమ్ డి హకీమ్ ,చిరంజీవి ,వెన్నెల మదర్ హ్యూమన్ యూత్ సొసైటీ రాజు కుమార్ , ఫ్యాకల్టీ, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగమల్ల రాజేందర్ ఉపాధ్యాయులు ఓదెలు ,కోమలత, అనురాధ ,రఘు ,తదితరులు పాల్గొన్నారు

## అడవి జంతువులను వేటాడడానికి తయారు చేసిన నాటు బాంబును కొరికి కుక్క మృతి

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు : ఎస్పీ రోహిత్ రాజు



**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

## తిమ్మారావుపేట లో సర్పంచ్ అభ్యర్థి గా గుగులోత్ సుమలత నామినేషన్ దాఖలు

బీఆర్ఎస్,సిపిఎం మద్దతుతో బరిలోకి



**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** ఏన్కూర్ మండలం మ్మారావుపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సిపిఎం పార్టీల సర్పంచ్ అభ్యర్థిగా గుగులోత్ సుమలత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, బోగినబోయిన వెంకటేశ్వర్లు, వేల్పుల రాములు, ఇటికాల లెనిన్, చిరునగిరి రామమూర్తి, మధు, మేడం రాఘవులు, డిల్లి రాంబాబు, బొందు రవి, చల్లా కోటేశ్వరావు, విసనపల్లి మనోహర్, యువ నాయకుడు సాయి, వేల్పుల చందు తదితరులు పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు.అభ్యర్థి గుగులోత్ సుమలత మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి ధ్యేయంతో ముందుకు వచ్చానని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# ‘చాలా ఏళ్లుగా ఉన్న కోరిక తీరింది’.. వెంకటేశ్



టాలీవుడ్ హీరో విక్టరీ వెంకటేశ్ ఈ ఏడాది సంక్రాంతికి బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ టాలీవుడ్ ఆడియన్స్‌ను అలరించింది. అయితే సంక్రాంతి వస్తున్నాం హిట్ తర్వాత వెంకీ మామ ఇటీవలే మరో మూవీని ప్రకటించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్షన్‌లో ఆయన నటిస్తున్నారు. మరోవైపు వచ్చే ఏడాది సంక్రాంతి సీజన్‌లోనూ వెంకీ మామ సందడి చేయనున్నారు. అనిల్ రావిపూడి-మెగాస్టార్ చిరంజీవి కాంబోలో వస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రంలో కనిపించనున్నారు. ఈ మూవీలో ఓ కీలక పాత్రలో వెంకీమామ నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు హీరో వెంకటేశ్. మనశంకర వరప్రసాద్ చిత్రంలో నా పాత్ర షూటింగ్ ముగిసిందని ట్వీట్ చేశారు. వెంకటేశ్ తన ట్వీట్‌లో రాస్తూ..’మనశంకరవరప్రసాద్ మూవీ కోసం ఈరోజు నా పాత్రను ముగించా. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం. నాకు ఇష్టమైన మెగాస్టార్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం నాకు ఎన్నో అందమైన జ్ఞాపకాలను మిగిల్చింది. ఎన్నో రోజులుగా మెగాస్టార్ చిరంజీవితో స్క్రీన్ పంచుకోవాలనే కోరిక ఉండేది. చివరికీ ఈ ప్రత్యేక చిత్రం కోసం అనిల్ రావిపూడి మమ్మల్ని ఒకచోట చేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది. 2026 సంక్రాంతిని మీ అందరితో థియేటర్లలో చూసేందుకు వేచి ఉండలేకపోతున్నా’ అంటూ పోస్ట్ చేశారు. కాగా.. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద పోటీపడనుంది.

# 18 కిలోలు తగ్గాను.. నచ్చకపోతే క్షమాపణలు చెబుతా



“నేను ఇండస్ట్రీకి వచ్చి పద్దెనిమిదేళ్లు అయింది. నా నటన గురించి ఇప్పటివరకు నెగెటివ్ కామెంట్స్ రాలేదు. ‘సైక్ సిద్ధార్థ’ సినిమా నచ్చకపోతే ప్రెస్‌మీట్ పెట్టి ప్రేక్షకులకు క్షమాపణలు చెబుతాను. ఒకవేళ ఫెయిల్ అయినా ఇక్కడే ఉంటూ సినిమాలు చేస్తాను. గెలిచేవరకు ప్రయత్నిస్తూనే ఉంటాను” అన్నారు శ్రీ నందు. వరుణ్ రెడ్డి దర్శకత్వంలో శ్రీ నందు, యామినీ భాస్కర్ జోడీగా నటించిన చిత్రం ‘సైక్ సిద్ధార్థ’. రానా స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 12న రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీ నందు మాట్లాడుతూ%-% “ఈ చిత్రకథ ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలా, యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. దర్శకులు రాఘవేంద్రరావు, సాయిరాజేశ్, అనుదీప్‌గార్లు మా సినిమా చూసి, అభినందించారు. ఈ చిత్రం కోసం నేను పద్దెనిమిది కిలోలు తగ్గాను” అని చెప్పారు. “మా సినిమా అందర్నీ ఎంటర్‌టైన్ చేస్తుంది” అన్నారు వరుణ్ రెడ్డి. “చాలా గ్యాప్ తర్వాత నా సినిమా రిలీజవుతోంది. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను” అన్నారు యామినీ భాస్కర్.



# ‘అలాంటి వారిని కఠినంగా శిక్షించాలి’

## రష్మిక వార్నింగ్!

టెక్నాలజీ వచ్చాక ప్రతి పని మరింత సులభతరమైపోయింది. ఇప్పుడు మనం పూర్తిస్థాయి డిజిటల్ ఇండియాగా మారిపోయాం. దీంతో సాంకేతికత పెరిగే కొద్ది సవాళ్లు కూడా అదే స్థాయిలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో.. అంతే వేగంగా సమస్యలు కూడా తెచ్చిపెడుతోంది. ముఖ్యంగా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఉద్యోగాలపై ప్రభావం మాత్రమే కాదు.. వ్యక్తిగత గోప్యతకు కూడా సవాల్‌గా మారింది. సినీతారలు ఫోటోలను ఇష్టమొచ్చినట్లుగా ఏఐతో ఏడిట్ చేసి నెట్టింట పోస్ట్ చేస్తున్నారు. వీటిలో మంచికంటే ఎక్కువగా అసభ్యకరమైన కంటెంట్ ఉంటోంది. వీటి బారిన ఇప్పటికే పలువురు అగ్ర సినీతారలు పడ్డారు. ఏఐని మంచి పనుల కోసం ఉపయోగించాలి కానీ.. ఎక్కువ శాతం దుర్వినియోగం చేయడానికే మొగ్గు చూపుతున్నారు. ?అలా చాలామంది సినీతారల ఫోటోలను మార్ఫింగ్ చేసిన సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు. ఇలా దుర్వినియోగానికి ఏఐని వాడుకోవడంపై రష్మిక మందన్నా రియాక్ట్ అయింది. ఏఐ అనే మన అభివృద్ధికి కోసమని.. అంతేకానీ అసభ్యతను సృష్టించడానికి కాదని ట్వీట్ చేసింది. మహిళలను లక్ష్యంగా చేసుకుని దుర్వినియోగానికి పాల్పడుతున్న కొంతమందికి నైతికత లేదని మండిపడింది. మనం నిజాన్ని సృష్టించినప్పుడు.. వివేచన అనేది గొప్ప రక్షణగా మారుతుందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. రష్మిక తన ట్వీట్‌లో రాస్తూ..’ ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోండి.. ఇంటర్నెట్ అనేది నిజానికి అద్దం లాంటిది కాదు.. అది ఏదైనా సృష్టించగలిగే ఓ కాన్వాస్. ఇకపై ఏఐ టెక్నాలజీని దుర్వినియోగానికి కాకుండా.. గౌరవప్రదమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించడానికి ఉపయోగించుకుందాం. ఇక్కడ మనం నిర్లక్ష్యం కంటే బాధ్యతగా వ్యవహరిద్దాం.. ప్రజలు మనుషుల్లా వ్యవహరించకపోతే.. అలాంటి వారికి కఠినమైన, క్షమించరాని శిక్షలు విధించాలి’ అంటూ పోస్ట్ చేసింది. ఇది కాస్తా నెట్టింట వైరల్ కావడంతో కొందరు నెటిజన్స్ రష్మికకు మద్దతుగా పోస్టులు పెడుతున్నారు.

## శతక్కొట్టిన రుతురాజ్, కోహ్లి..

# రాహుల్ మెరుపు ఇన్నింగ్స్

సౌతాఫ్రికాతో రెండో వన్డేలో టాస్ ఓడిన టీమిండియా తొలుత బ్యాటింగ్‌కు దిగింది. రాయ్‌పూర్ వేదికగా బుధవారం నాటి మ్యాచ్‌లో నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 358 పరుగులు సాధించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (22), రోహిత్ శర్మ (14) విఫలం కాగా.. విరాట్ కోహ్లి (102), రుతురాజ్ (105) సెంచరీలతో చెలరేగారు.

**రాహుల్ మెరుపు అర్ధ శతకం**

తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్ అజేయ అర్ధ శతకం (43 బంతుల్లోనే 66)తో అదరగొట్టగా.. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (1) రనౌట్ అయ్యాడు. మిగిలిన వారిలో మరో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ రెండు, నంద్రీ బర్గర్, లుంగి ఎంగిడి తలా ఒక వికెట్ పడగొట్టారు.



కాగా స్వదేశంలో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ లో భాగంగా టీమిండియా రాంచిలో గెలిచి 1-0తో ఆధిక్యంలో ఉంది. తొలి వన్డేలో 349 పరుగులు చేసిన భారత్.. ప్రొటీస్‌పై 17 పరుగుల తేడాతో నెగ్గింది. తాజాగా మరోసారి 358 పరుగుల మేర భారీ స్కోరు సాధించిన టీమిండియా.. సఫారీలకు 359 పరుగుల టార్గెట్ విధించింది. ఇదిలా ఉంటే.. సౌతాఫ్రికాపై వన్డేల్లో భారత్‌కు ఇది రెండో అత్యధిక స్కోరు.

వన్డేల్లో సౌతాఫ్రికాపై టీమిండియా అత్యధిక స్కోర్లు టాప్-5 జాబితా

గ్వాలియర్ వేదికగా 2010లో 401/3
రాయ్‌పూర్ వేదికగా 2025లో 358/5
రాంచి వేదికగా 2025లో 349/8
కార్డిఫ్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ 2013లో 331/7
కోల్‌కతా వేదికగా వన్డే వరల్డ్‌కప్ 2023లో 326/5.

# సౌతాఫ్రికాకు భారీ షాక్

రాయ్‌పూర్ వేదికగా టీమిండియాతో జరుగుతున్న రెండో వన్డేలో సౌతాఫ్రికాకు భారీ షాక్ తగిలింది. ఈ మ్యాచ్‌లో ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ నాంద్రే బర్గర్ గాయపడ్డాడు. భారత ఇన్నింగ్స్ 39వ ఓవర్ వేసే క్రమంలో బర్గర్ తొడ కండరాలు పట్టేశాయి. ఆ ఓవర్‌లో తొలి బంతిని కాస్త ఇబ్బంది పడుతూనే సంధించిన బర్గర్.. రెండో బంతిని మాత్రం బౌల్ చేయలేకపోయాడు. బంతిని వేసే క్రమంలో అతడు రెండు సార్లు తన రన్ అప్‌ను కోల్పోయాడు. బర్గర్ అసౌకర్యంగా కన్పించాడు. వెంటనే ఫిజియో మైదానంలోకి వచ్చి చికిత్స అందించాడు. అయినప్పటికి అతడు నొప్పి తగ్గలేదు. దీంతో ఫిజియో సాయంతో మైదానాన్ని వీడాడు. ఆ సమయంలో బర్గర్ నడిచేం?దుకు ఇబ్బంది పడినట్లు కన్పించింది. అతడు తిరిగి మైదానంలో రాలేదు. ఓవరాల్‌గా 6.1 ఓవర్లు బౌలింగ్ చేసిన బర్గర్ 43 పరుగులిచ్చి ఓ వికెట్ పడగొట్టాడు. అయితే టీ20 సిరీస్‌కు ముందు బర్గర్ గాయపడడం సౌతాఫ్రికా టీమ్‌మెనెజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. ఇప్పటికే స్టార్ పేసర్ కగిసో రబాడ కూడా గాయం కారణంగా జట్టు బయట ఉన్నాడు. టీ20 సిరీస్ డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఆ సమయానికి బర్గర్ పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడో లేదో వేచి చూడాలి.

భారత్ భారీ స్కోర్..

ఇక రెండో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగుల భారీ స్కోర్ సాధింది. భారత బ్యాటర్లలో విరాట్ కోహ్లి(102), రుతురాజ్ గైక్వాడ్(105) సెంచరీలతో సత్తాచాటగా.. కేఎల్ రాహుల్(66) హాఫ్ సెంచరీతో మెరిశాడు.



ప్రోటీస్ బౌలర్లలో మార్కో జాన్సెన్ రెండు, ఎంగిడి, బర్గర్ తలా వికెట్ సాధించారు.

## స్పోర్ట్స్

# వరుస సెంచరీలతో ఫుల్ ఫామ్‌లో విరాట్

**ఇలాగే ఆడితే ప్రపంచకప్ జట్టులో చోటు పక్కా..!**



టీమిండియా సీనియర్ బ్యాట్స్‌మెన్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. రాంచీలో జరిగిన తొలి వన్డేలో సెంచరీతో రాణించిన కింగ్ కోహ్లీ.. తాజాగా రాయ్‌పూర్‌లో జరిగిన వన్డేలోనూ సెంచరీ చేశాడు. కోహ్లీ 90 బంతుల్లో సెంచరీని పూర్తి చేశాడు. వన్డేల్లో 53వ సెంచరీ చేశాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో 84వ సెంచరీ. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డు 100 సెంచరీలు సాధించిన సచిన్ టెండూల్కర్ పేరు మీద ఉంది. ఇదిలా ఉండగా.. దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ 93 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 102 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. 2027 వరకు వన్డే వరల్డ్ కప్ వరకు ఆడతాడా? లేదా? అన్ని చర్చ సాగుతుంది. అయితే, గత కొద్దిరోజులుగా విరాట్ కోహ్లీ ఫామ్ లేకపోవడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో విరాట్ బ్యాక్ టూ బ్యాక్ సెంచరీలు చేసి మళ్లీ ఫామ్‌ను అందిపుచ్చుకున్నాడు. తాను 2027 వరల్డ్ కప్ వరకు ఆడగలనని చాటి చెప్పాడు. విరాట్ ప్రస్తుత ఫామ్‌ని పరిశీలిస్తే ప్రపంచకప్ వరకు ఆడగలడని విశ్లేషకులు భావిస్తున్నారు. విరాట్ ప్రస్తుతం భారత్ తరఫున వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఇప్పటికే టెస్టులతో పాటు టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే, రెండేళ్ల తర్వాత జరిగే ఈ ఐసీసీ టోర్నీ కోసం తన ఫిట్‌నెస్‌ను ఎలా కాపాడుకుంటాడన్న చర్చ సాగుతుండగా.. ఈ సిరీస్‌లో వరుస సెంచరీలతో కోహ్లీ విమర్శలకు సమాధానం ఇచ్చాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.